17వ వసంతంలోకి

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 8 డిసెంబర్ 2023 : పేజీలు 10


## ఎల్బీనగర్ గడ్డపై ఎగిరిన

# గులాబీ జెండా

- రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా బీఆర్ఎస్ గెలుపు
- స్థానిక అభివృద్ధి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై నమ్మకంతో పార్టీపై పెరిగిన అభిమానం
- ఉద్యమ గడ్డపై గులాబీ సైన్యాన్ని ఏర్పాటు చేసిన దేవిరెడ్డి
- అన్ని డివిజన్లలో బీజేపీ కార్పొరేటర్లు ఉన్నా గెలుపు అనివార్యం





హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ గడ్డపై తొలిసారిగా గులాబీ జెండా ఎగిరింది. కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న ఈ నియోజకవర్గంలో బీఆర్ ఎస్ పార్టీ గెలుపొంది, కోట గోడలు బద్ధలు కొట్టింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు చేపట్టిన ఈ గడ్డపై ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వాత బీఆర్ ఎస్ జెండా ఎగిరింది. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి, పార్టీని బలో పేతం చేయడంతో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్బీనగర్లో తొలిసా రిగా కారు పార్టీ విజయం సాధించింది. ఈ నియోజకవర్గంలోని అన్ని డివిజ న్లలో బీజేపీ కార్పొరేటర్లు ఉన్నా బీఆర్ ఎస్ పార్టీ గెలుపొందడంపై ఇక్కడ జరిగిన అభివృద్ధికే ప్రజలు పట్టం కట్టారని స్థానికులు చెబుతున్నారు. **తొలిసారిగా బీఆర్ ఎస్ గెలుపు..** ఎల్బీనగర్ నియోజకవర్గం అంటేనే ఉద్యమాలకు పెట్టింది పేరు. ఈ నియోజకవర్గంలోనే తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి అమరుడు అయ్యాడు. ఈ ప్రాంతంలోనే ప్రత్యే క రాష్ట్ర ఉద్యమ కారులు ఎక్కువ అని చెప్పవచ్చు.

మిగతా 2లో

## మా ఇండ్లను

# కాపాడండి



-ముషీరాబాద్ మేజర్ న్యూస్ ; ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్ స్వామి వివేకానంద నగర్ కాలనీవాసులకు తమ ఇండ్లను కూల్చివేస్తే ఆత్మహత్యలకైనా పూనుకుంటామని 70 ఏళ్ల నుంచి నివాసం ఉంటున్న ఇండ్లను కూల్చివేస్తే ఎక్కడికి వెళ్లాలని మా ఇండ్ల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తి లేదని వివేకానంద నగర్ కాలనీవాసులు డిమాండ్ చేశారు. వివేకానంద నగర్ లో ఇండ్లను కూల్చివేస్తామని నోటీసులు ఇవ్వడం పై కాలనీవాసులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గాంధీనగర్ డివిజన్ స్వామి వివేకానంద నగర్ లో 70 ఏళ్లుగా నివాసం ఉంటున్న మాపై జిహెచ్ఎంసి సర్కిల్ 15 టౌన్ ప్లానింగ్ అధికారులు ఇండ్లను ఖాళీ చేయాలని లేదంటే కూల్చివేస్తామనడం ఎంతవరకు సమాజం అన్నారు తమ ఇళ్ళను కూల్చివేస్తే మేము ఎక్కడికి వెళ్లాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాలనీలో ఇండ్ల సమస్య ఇప్పటికే కోర్టులో ఉందని కోర్టులో కేసు ఉండగా కూల్చివేస్తామని పైనుంచి ఆర్డర్స్ అంటూ బెదిరిస్తున్నారు. స్వామి వివేకానంద నగర్ ఇండ్లను కాపాడుకోవడానికి ఎంతవరకైనా తెగిస్తామన్నారు ప్రాణాలను సైతం పణంగా పెడతామని హెచ్చరించారు. మా ఇంట్లో జోలికొస్తే తీవ్ర పరిణామం ఎదురుకోక తప్పదని అన్నారు. 1990లో శతాబ్ది అపార్ట్మెంట్ వారు ఇక్కడ నాలా పక్కన స్థలాన్ని తీసుకొని నాలా స్థలాన్ని కూడా కబ్జా చేసి అపార్ట్మెంట్ నిర్మించుకున్నారని తెలిపారు. దళితులమనే మమ్మల్ని కించపరుస్తూ అగ్రవర్ణ అపార్ట్మెంట్ వాసులు తమపై దౌర్జన్యానికి దిగుతున్నారన్నారు. తమకు విశాలవం తమైన రోడ్ల కోసం పేదవారి ఇండ్లను కూలుస్తారా అని ప్రశ్నించారు.

మిగతా 2లో

# ప్రజలకు అండగా ఉంటా

## పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించిన ఎమ్మెల్యే వివేకానంద





కొంపల్లి మేజర్ న్యూస్ : జనం మెచ్చిన నేత హ్యాట్రిక్ ఎమ్మెల్యే కే.పీ.వివేకానందుడు అర్హతే ప్రామాణికంగా సంతృప్తస్థాయిలో పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించి ప్రజలకు ఓ భరోసాగా నిలిచారు. తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో హ్యాట్రిక్ గెలుపుతో రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా కనీవినీ ఎరుగని రీతిలో 85576 ఓట్ల మెజారిటీని సాధించి రాష్ట్ర రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్న కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి. వివేకానందని గురువారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలు కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, అభిమానులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్దకు భారీగా చేరుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ మీ అభిమానం, మీ ప్రేమ ఎల్లవేళలా ఇలాగే ఉండాలన్నారు. మీ అందరి సహకారంతోనే నియోజకవర్గ సాధ్య మవుతుందని తెలిపారు. మునుముందు నియోజకవర్గాన్ని మరవంత అభివృద్ధి చేసేందుకు తన వంతు సాయి శక్తుల కృషి చేస్తానని తెలిపారు.

సూర్య
శుక్రవారం
8 డిసెంబర్ 2023

# నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం

## రాష్ట్ర అధ్యక్షులు కాసం ప్రభాకర్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :తెలంగాణ ప్రజల ఆకాంక్షాలకు అనుగుణంగా ఏర్పడ్డ ప్రజాస్వామ్య ప్రభుత్వం లో సుస్థిర పాలనను అందించుటకు గాను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు ఇతర మంత్రివర్గ సభ్యులకు తెలంగాణ ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం (జి టి ఏ) పక్షాన, సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాసం ప్రభాకర్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేరోజు బ్రహ్మాచారిలు హృాఎదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. తమ పాలనలో సామాజిక అభివృా ఎద్ధి సూచికలో అత్యంత ప్రధానమైన విద్యా రంగాన్ని అగ్రభాగన నిలబెడుతారానే విశ్వాసాన్ని తాము వ్యక్తపరుస్తున్నామన్నారు. అలానే గత నాలుగు దశబ్దాలుగా ప్రభుత్వ, స్థానిక సంస్థల ఉపాధ్యాయుల సర్వీసు రూల్స్ అంశాలను, పదోన్నతుల ప్రక్రియలను అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో, చట్టపరమైన, రాజ్యాంగ పరమైన పద్ధతిలో మీ పరిపాలనలో పరిష్కరిస్తారని ఆశిస్తున్నామని అన్నారు. తద్వారా ఉపాధ్యాయుల్లో నెలకొని ఉన్న నిరాశ నిస్పృాఎహలు తొలగిపోయి ప్రభుత్వానికి ఎల్లవేళలా అన్ని వర్గాల ఉపాధ్యాయులు సహకారం అందిస్తూ రాష్ట్రాన్ని అభివృాఎద్ధి పదంలో పరుగులు పెట్టించేందుకు వీలుగా ఉంటుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగుల పెండ్లి పాలన రాష్ట్రంలో సాగాలని ఆశిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ టీచర్లు పడిన సమస్యలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరమగీతం పాడాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ విధానాలను అంకిత భావంతో ప్రజలకు చేరువ చేసేందుకు తాము నిత్యంకృాఎషి చేస్తామని నూతన ప్రభుత్వానికి కాసం ప్రభాకర్ , మేరోజు చారీలు స్పష్టం చేశారు.

# ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలను విజయవంతం చేద్దాం

## శ్రీశ్రీ కళావేదిక బ్రోచర్‌ను ఆవిష్కరించిన నటుడు, జబర్దస్త్ ఫేం రాకెట్ రాఘవ టీమ్ ఫణి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :డిసెంబర్ 16,17 తేదీల్లో పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని బుద్దాల కన్వెన్షన్ హాల్లో 30 గంటల 30 నిమిషాల 30 సెకనుల పాటు నాన్ స్టాప్ గా నిర్వహించే ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలను విజయవంతం చేయాలని నటుడు ఫణి అన్నారు.హైదరాబాద్ మణికొండ శ్రీ శ్రీ కళావేదిక హైదరాబాద్ టీం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రపంచ ప్రఖ్యాత గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృాఎతిక, సామాజికసేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ ప్రపంచ తెలుగు సాహిత్య, సాంస్కృాఎతిక అకాడమీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ(పూర్వ) సభ్యులు, గుర్రం జాషువా అవార్డు గ్రహీత, డా. బోయి భీమన్న జీవిత సాఫల్య పురస్కార గ్రహీత, అక్షర తపస్వి డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో, శ్రీశ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ అంతర్జాతీయ సమన్వయకర్త కొల్లి రమావతి ఆధ్వర్యంలో డిసెంబర్ 16,17 తేదీల్లో తాడేపల్లిగూడెంలోని బుద్దాల కన్వెన్షన్ హాల్లో 30 గంటల 30 నిమిషాల 30 సెకనుల పాటు నాన్ స్టాప్ గా జరిగే ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాల బ్రోచర్ ను ఫణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రతాప్ సాహిత్య సేవలను కొనియాడారు .ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక జాతీయ కల్చరల్ వింగ్ డైరెక్టర్ దేబా విజయ్ కుమార్, జాతీయ కార్యదర్శి డా. ఎర్ర సతీష్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గరిమెళ్ల రాజేంద్రప్రసాద్ , మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# సుదర్శన నరసింహ హోమంలో పాల్గొన్న పాల్వాయ్ హరీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మేడ్చల్ జిల్లా, బాచుపల్లి క్రాంతి నగర్ నందు గల శ్రీ మదలర్మేల్ మంగా, పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో తృాఎతీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఐదు రోజుల పాటు జరగనున్న ఈ ఉత్సవాలకు నగరం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావడం విశేషంగా చెప్పుకోవచ్చు. గురువారం ఆలయ చైర్మన్ మాధవరం కాంతారావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సుదర్శన నరసింహ హోం, పూర్ణాహుతి కార్యక్రమంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వేద పండితులు రాజ గోపురం వద్ద పూర్ణ కుంభంతో వారికి స్వాగతం పలికారు. అనంతరం శ్రీ మదలర్మేల్ మంగా, పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆయనను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి భారీగా తరలిన కెఎస్ఆర్ టీమ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భముగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి రాష్ట్ర సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి అభిమానులతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా నిజాంపేట్ అభయ ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుండి రేవంత్ రెడ్డి అభిమానులు, కార్యకర్తలు భాణసంచాలు కాలుస్తూ భారీ ర్యాలీగా ఎల్.బి. స్టేడియంకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కెఎస్ఆర్ తో పాటు మధు, శ్రీనివాస రాజు, విజయ్ చౌదరి, ప్రవీణ్ రెడ్డి, ప్రేమ్ కుమార్, మధుసూదన్ రెడ్డి, వంశీ, ఫణి, అనంతయ్య, నాయక్, కెఎస్ఆర్ టీమ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ గడ్డపై ఎగిరిన గులాబీ జెండా

**మొదటి పేజి తరువాయి :**అయినా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గడిచిన 10 ఏండ్లలో ఇప్పటి వరకు ఎప్పుడూ కూడా ఉద్యమ పార్టీగా అధికారంలోకి వచ్చిన బీఆర్ ఎస్ గెలుపొందకపోవడం గమనార్హం. కాగా, ఇక్కడ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టీడీపీ, కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాయి. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అభివృాఎద్ధిని ఆకాంక్షిస్తూ, బీఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఆ తర్వాత ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేసిన అభివృాఎద్ధి, పార్టీని బలోపేతం చేయడంతో ఇక్కడ గులాబీ పార్టీ జెండా తొలిసారిగా ఎగిరింది. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో 48 మంది బరిలో ఉండగా, హేమాహేమీలను ఓటమి పాలు చేస్తూ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి 22,314 ఓట్ల మెజార్టీతో విజయం సాధించి, చరిత్రను తిరగరాశారు.

**కండ్ల ముందు అభివృద్ధి..** ఎల్బీనగర్ నియోజకవర్గం అంటే ఒకప్పుడు జీహెచ్ఎంసీ పరిధిలో సమస్యల వలయంలో చుట్టుకున్న కానిస్టెన్సీగా పేరున్నది. కానీ, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొంది బీఆర్ ఎస్ పార్టీలో చేరిన తర్వాత కొన్ని వేల కోట్లను నియోజకవర్గానికి తీసుకువచ్చి అభివృాఎద్ధికి కేరాఫ్ ఎల్బీనగర్ అన్న చందంగా మార్చారు. ముఖ్యంగా ప్రధాన రహదారులపై ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ రహదారులు వంటి వాటితో ఎల్బీనగర్ రింగ్ రోడ్డు స్వరూపాన్నే మార్చేశారు. ఇక నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల పరిధిలో ఉన్న కాలనీల్లో నిత్యం మార్నింగ్ వాక్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ కాలనీల సమస్యలు తీర్చేందుకు కృాఎషి చేశారు. ముఖ్యంగా నాగోల్ డివిజన్ పరిధిలోని ఫతుల్లాగూడను చూస్తే ఇక్కడ జరిగిన అభివృాఎద్ధి ఏమిటో ఇట్టే అర్థమవుతుంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా చేసిన అభివృాఎద్ధిని చూసి ఓటు వేయాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఓటర్లను కోరారు. కండ్ల ముందు చేసిన అభివృాఎద్ధిని చూసిన ఓటర్లు ఎమ్మెల్యే దేవిరెడ్డికే పట్టం కట్టారు.

**పార్టీ బలోపేతం..** కాంగ్రెస్ పార్టీకి కేరాఫ్గా ఉన్న ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి బీఆర్ ఎస్ పార్టీలో చేరిన తర్వాత బీఆర్ ఎస్ పార్టీని బలోపేతం చేశారు. పార్టీ చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో ఆయన సక్సెస్ అయ్యారని చెప్పవచ్చు. ముఖ్యంగా ఇక్కడ సెటిలర్లు ఎక్కువగా ఉండడంతో వారందరినీ బీఆర్ ఎస్వైపు మళ్లించడంలో ఆయన విజయం సాధించారు. తెలంగాణ ఉద్యమకారులకు ప్రాముఖ్యతనిస్తూ, స్థానికంగా ఉన్న ప్రధాన పార్టీల లోపాలను ఎత్తి చూపుతూ అభివృాఎద్ధి చేస్తున్న పార్టీలోకి స్వచ్ఛందంగా చేరేలా కృాఎషి చేశారు. ఎల్బీనగర్ గడ్డపై తొలిసారిగా గులాబీ పార్టీ జెండా ఎగిరిందంటేనే స్థానిక ఎమ్మెల్యేగా దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చేసిన కృాఎషి, అందరి నాయకులు, నేతలతో కలిసి ముందుకు వెళ్లడంతోనే కారు పార్టీ క్యాడర్ పెరిగిందని చెప్పవచ్చు. నియోజకవర్గంలోని ఏ కాలనీకి వెళ్లినా ప్రతి ఒక్కరినీ పేరుపేరునా పలుకరిస్తూ, ప్రజల్లో ఒకడిగా కలిసి పోతూ ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డికి అభిమానులు కూడా ఎక్కువే. స్థానికంగా ఆయన చేస్తున్న అభివృాఎద్ధి, పార్టీ కార్యక్రమాలతోనే ఎల్బీనగర్లో కారు పార్టీ గెలుపునకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు.

# మా ఇండ్లను కాపాడండి

**మొదటి పేజి తరువాయి :**గతంలో కోర్టు కేసు వివాదం జరిగినప్పుడు ఇక్కడ స్థలం ఈ పేద ప్రజలకు చెందుతుందని తెలిపిన కూడా కూల్చివేతలకు సిద్ధం కావడం ఏంటని ప్రశ్నించారు.23 కుటుంబాలు జీవిస్తున్న ఇక్కడ తమకు రిజిస్ట్రేషన్లు కూడా చేసుకున్నామని అందరం టాక్సులు కూడా కడుతున్నామని తెలిపారు.కోర్టు నుండి స్టే ఆర్డర్ వస్తుందని తెలుసుకొని మమ్ములను వత్తిడికి గురిచేస్తున్నారని స్పష్టంచేశారు.గతంలో ప్రభుత్వ అధికారులు కూడా శతాబ్ది అపార్ట్మెంట్ మాటలు విని ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. ప్రత్యామ్నాయ మార్గం చూపకుండా హింసించడం తగదని హెచ్చరించారు.ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని త మకు న్యాయం చేయాలని లేని పక్షంలో ఆత్మ హత్యేలే శరణమని స్థానిక బస్తీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు

# జనం మెచ్చిన నేత బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్‌న్యూస్ : సైనిక్ పూరి లోని పార్టీ కార్యాలయం లో గురువారం నూతనంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు గురువారం మూడవరోజు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలు కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, అభిమానులు , కార్యాలయం వద్దకు భారీగా చేరుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ మీ అభిమానం, మీ ప్రేమ ఎల్లవేళలా ఇలాగే ఉండాలన్నారు.

# అట్టహాసంగా దివ్యాంగులకు అవార్డుల 2023 ప్రదానోత్సవం



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్: మేరీ గ్లోరి లిలియన బ్రెకెల్మాన్స్ దివ్యాంగుల అవార్డు 2023కాథలిక్ హెల్త్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యం లో లిలియన్ ఫౌండేషన్ సంస్థ సహకారంతో తూముకుంట మున్సిపాలిటీ లోని దేవరయాంజిల్ లోని చాయ్ ట్రైనింగ్ సెంటర్ లో బహుమతుల ప్రధానం కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఉన్న దివ్యాంగులకు, పేదలకు సేవలు అందిస్తున్న సంస్థలకు చాయ్ లిలియానా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మేరీ గ్లోరి – లిలియన బ్రెకెల్మాన్స్అవార్డ్ లు ప్రదానోత్సవాన్ని ప్రతి ఏట నిర్వహిస్తున్నాము అని సంస్థ డైరెక్టర్ జనరల్ ఫాదర్ మాత్యు అబ్రహం అన్నారు. అనంతరం ఆయన చేతుల మీదు గా అవార్డులు ప్రదానం చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...'సిస్టర్ డాక్టర్ మేరీ గ్లోరి (చాయ్ వ్యవస్థాపకురాలు), లిలియన బ్రెకెల్మన్స్ (లిలియన్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు)' దివ్యాంగుల జీవితాలలో చెప్పుకోదగిన ఆదర్శప్రాయమైన మార్పులను తీసుకువచ్చారు అని అన్నారు. ఈ అవార్డ్స్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం దివ్యాంగుల అభివృఎద్ధి కోసం పని చేసిన ఈ ఇద్దరు గొప్ప మహిళలను గౌరవించడం కోసం ఈ అవార్డును స్థాపించారు అని తెలిపారు.దివ్యాంగ చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృఎతిక ప్రదర్శనలతో అవార్డు ప్రదానోత్సవం అట్టహాసంగా జరిగింది. అవార్డులతో పాటు నగదు పురస్కారాలు అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో లిలియానే ఫౌండేషన్ డైరెక్టర్ ఎరిక్ మెన్, సి బి ఎం ఇండియా ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ సోనీ థామస్, జనరల్ మేనేజర్ వి – గార్డ్ ఇండస్ట్రీస్ బాబు అరవల్, డిప్యూటీ జనరల్ మేనేజర్ వి – గార్డ్ ఇండస్ట్రీస్ ప్రదీప్, అఖిల్ పాల్, సెన్స్ ఇంటర్నేషనల్ ఇండియా డైరెక్టర్, చాయ్ సంస్థ సిబ్బంది డా. సమీర్, బెన్నీ అంటోనీ, విశాల్ గుప్తా, ఎం.కే రాజు, సోమ శేఖర్, వెంకటరావు, దీప్తి, మనిష్ తదితరులు పాల్గొన్నారు.

## సెలబ్రిటీ అవార్డు అందుకున్న బ్రహ్మశ్రీ రామ కృష్ణ చారీ



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఫుడ్, ఫ్యాషన్, ట్రావెల్, లైఫ్ స్టైల్, మీడియా, సోషల్ మీడియా రంగాలలో ప్రతిభను కనబరిచిన వారికీ బెంగళూర్ వైదేహి సర్కిల్ ఎస్సోటో రిక్రియేషన్ సెంటర్ లో అవార్డులని ప్రధానం చేశారు ఈ అవార్డులలో ఇండియన్ ఇన్ ఫ్లూఎన్ సర్ సెలబ్రిటీ ప్రతిభ అవార్డును నగరానికి చెందిన బ్రహ్మశ్రీ రామ కృఎష్ణ చారీ అమన్ వర్మ మరియు లక్కీ తారార్ చేతుల మీదుగా బెంగళూర్ అందుకున్నారు ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన 300 మంది పాల్గొని అవార్డ్స్ అందుకున్నారు.

## రేవంత్ రెడ్డి సీఎం అయిన సందర్భంగా సంబురాలు

**నవీన్ యాదవ్‌కి మిఠాయిలు తినిపించిన అభిమానులు**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చెయ్యడం, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం తో జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ శ్రేణులు నవీన్ యాదవ్ ఆధ్వర్యం లో సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నవీన్ యాదవ్ కి పలువురు అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిఠాయిలు తినిపించి, అందరికి పంపిణి చేసారు. ఇది ప్రజా ప్రభుత్వమని, పక్షపాతం లేకుండా ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని నవీన్ యాదవ్ పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కొండ యాదగిరి



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :వరుసగా రెండోసారి అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డిని గురువారం తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండ యాదగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొండ యాదగిరి మాట్లాడుతూ ప్రణాళిక బద్దంగా నియోజకవర్గాన్ని అభివృఎద్ధి చేయడంలో ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి సాటి మరెవరు లేరన్నారు. ప్రజలు మెచ్చిన నాయకుడు కాబట్టే ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృఎద్ధి కోసం మరో మారు గెలిపించుకున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయ చైర్మన్ నల్ల రఘుమా రెడ్డి ,మాధవనగర్ ,దుర్గనగర్ కాలనీ వాసులు వెంకటేష్ , నర్సింహా, నగేష్, కొండల్, హరిక్రిష్ణ, రాజు, వెంకట్ తదితులున్నారు.

## తెలంగాణ అమెరికా తెలుగు సంఘం సేవా దినోత్సవాలు



సోమాజిగూడ/మేజర్ న్యూస్:ఈ నెల 11 నుంచి 23వ తేదీ వరకు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న జిల్లాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ అమెరికా తెలుగు సంఘం అధ్యక్షుడు కంచరకుంట్ల వంశీరెడ్డి తెలిపారు. సేవా కార్యక్రమాలకు సంబందించిన వివరాలను ఆయన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. 11వ తేదీన మాసబ్యాంక్ రెడ్క్రస్ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం, నిర్వహించడంతో పాటు 400 మంది విద్యార్థులకు శానిటరీ నాప్కిన్స్ అందజేస్తారని తెలిపారు. 12న టీహబ్లో ఎమర్జింగ్ టెక్నాలజీస్, ఎకోసిస్టమ్పై కార్యక్రమాలు, 13న నల్లగొండ జిల్లా దేవరకొండలో ఆలయ ప్రారంభోత్సవం, 14న భువనగిరిలో డిజిటల్ లైబ్రరీ, 15న సిద్దిపేట జిల్లా గజ్వేల్లో వికలాంగులకు ట్రైసైకిళ్ళ పంపిణీ, 16న నెక్లెస్ రోడ్డులో 5కే రన్, 17న వికారాబాద్ జిల్లా పరిగిలో వికలాంగులకు కృఎత్రిమ అవయవాల పంపిణీ 18,19న హన్మకొండలో ఉద్యోగమేళా, 20న యాదాద్రి, సుంకిశాల దేవాలయాల సందర్శనతో పాటు ప్రభుత్వ పాఠశాలల అభివృఎద్ధికి ఆర్థిక చేయూత, 21న బాసరలో విద్యార్థుల కోసం కమ్యూనిటీ హాల్ కోసం శంకుస్థాపన, 22న అచ్చంపేటలో పాఠశాల అభివృఎద్ధి పనులు ప్రారంభోత్సవం, 23న నగరంలోని రవీంద్రభారతిలో గ్రాండ్ఫినాలే వేడుకలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ నుంచి వచ్చిన ఎంతో మంది తెలుగు వారితో కలిపి తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ఏర్పాటు చేశామని ఈ వేదిక ద్వారా ప్రతియేటా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలకు వి. సురేష్రెడ్డి కోఆర్డినేటర్గా వ్యవహరించనున్నారని ఆయన తెలిపారు.

## ఇఇపిసి ఇండియా నుండి స్టార్ పెర్ఫార్మర్ అవార్డును అందుకున్న తోషిబా



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశం యొక్క ట్రాన్స్మిషన్ డిస్ట్రిబ్యూషన్ పరికరాల మార్కెట్లో అగ్రగామిగా ఉన్న తోషిబా ట్రాన్స్మిషన్ డిస్ట్రిబ్యూషన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ (టిటిడిఐ) ను, ఇంజనీరింగ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఇఇపిసి) స్టార్ పెర్ఫార్మర్ అవార్డుతో సత్కరించింది. ఎలక్ట్రిక్ మోటార్లు, జనరేటర్లు మరియు ట్రాన్స్ఫార్మర్లు మరియు విడిభాగాలు – లార్జ్ ఎంటర్ప్రైజెస్ విభాగంలో టిటిడిఐ ఎగుమతుల్లో అత్యుత్తమ జాతీయ అవార్డును గెలుచుకుంది. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ఒక అవార్డు కార్యక్రమంలో టిటిడిఐ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ హిరోషి ఫురుటా ఈ అవార్డును అందుకున్నారు. ఇఇపిసి ఇండియా అందించిన స్టార్ పెర్ఫార్మర్ అవార్డు, ప్రపంచవ్యాప్తంగా అభివృఎద్ధి చెందిన/అభివృఎద్ధి చెందుతున్న దేశాలలో ఉన్న అనేక ప్రసిద్ధ ఎలక్ట్రికల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ యుటిలిటీలు మరియు అనేక ఇతర వినియోగదారులకు దాని ఉత్పత్తులను ఎగుమతి చేయడంలో టిటిడిఐ అసాధారణమైన పనితీరును కనబరిచింది ఈ పురస్కారంపై టిటిడిఐ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ హిరోషి ఫురుటా మాట్లాడుతూ, ఇఇపిసి ఇండియా నుండి ఈ ప్రతిష్టాత్మక ప్రశంసలను అందుకోవడం మాకు గౌరవంగా ఉంది. జపాన్లోని తోషిబా కార్పొరేషన్, ట్రాన్స్మిషన్ డిస్ట్రిబ్యూషన్ వ్యాపారం కోసం టిటిడిఐని తన గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్గా స్థాపించింది. ఈ గుర్తింపు పవర్ ట్రాన్స్ఫార్మర్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లు మరియు గ్యాస్తో కూడిన విస్తృఎత శ్రేణి అధిక–నాణ్యత, విశ్వసనీయ మరియు సమర్థవంతమైన ప్రసార మరియు పంపిణీ పరికరాలను తయారు చేయడం మరియు పంపిణీ చేయడం ద్వారా మేక్–ఇన్–ఇండియా ఎగుమతి–భారతదేశం చొరవకు మా అంకితభావాన్ని పునరుద్ఘాటిస్తుంది. ఈ అవార్డు మా రాజీలేని శ్రేష్ఠత మరియు ఆవిష్కరణలను కొనసాగించడానికి మమ్మల్ని ప్రేరేపిస్తుంది అన్నారు.

## ఇచ్చిన హామీలను అమలు చేయాలి : వడ్లమూరి



అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం పైన రాజకీయ ప్రజా యుద్ధం తప్పదని దళిత బహుజన పార్టీ ౖా జాతీయ అధ్యక్షులు. వడ్లమూరి కృష్ణ స్వరూప్ ప్రకటించారు. నేడు పార్టీ కేంద్ర కార్యాలయం లో జరిగిన మీడియా సమావేశం లో మాట్లాడుతూ.. కెసిఆర్ సర్కార్ అనుసరించిన నియంత్రత్య పాలన పైన తెలంగాణ ప్రజలు విసిగించి తిరుగుబాటు చేసారని. ప్రత్యామ్నాయం గా కాంగ్రెస్ ను ఆదరించారాని తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసికోవాలన్నారు. ప్రస్తుతం తెలంగాణ లో దొరల పాలన పోయిన పటేల్ రెడ్డి రాజ్యం వచ్చిదన్నారు. దళిత బహుజన రాజ్యాంగపు హక్కులకు భంగం వాటిల్శితే దళితుల తిరుగుబాటు తప్పదన్నారు. కాంగ్రెస్ పాలన లో పాలక మండలి ని రద్దు చేయాలని డిమాండ్ చేసారు.కెసిఆర్ పాలన లో దారి మళ్ళిన ఎస్సీ. ఎస్టీ డెవలప్మెంట్ ఫండ్ నిధులు మూడు లక్షల కోట్ల రూపాయల నిధులను తిరిగి రాబట్టాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ చుట్టూ ఉన్న వేల ఎకరాల ప్రభుత్వం భూములను రియల్ ఎస్టేట్ కార్పొరేట్ దోపిడీ వర్గం నుండి కాపాడాలని సీఎం రేవంత్ రెడ్డి ని కోరారు. దళితుల పైన దాడులు చేసిన వారిని కఠిన గా శిక్షించాలని. ఎస్సీ. ఎస్టీ చట్టం ను పటిష్టంగా అమలు చేయాలని నూతన రాష్ట్ర హోమ్ మంత్రి కి విజ్ఞప్తి చేసారు.ఈ సమావేశం లో పార్టీ తెలంగాణ రాష్ట్ర కో. ఆర్డినేటర్ దాసరి భాస్కర్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరం సతీష్ కుమార్. మహిళా నగర అధ్యక్షురాలు బండారి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# 9న ఫెర్టీ 9 బేబీ మీట్

**–ముఖ్య అతిథిగా హాజరు కానున్న సినీ నటి స్నేహ.**

**–లోగో విడుదల చేసిన డాక్టర్ సి. జ్యోతి**



సోమాజిగూడ/మేజర్ న్యూస్:హైదరాబాద్ : సంతాన సాఫల్య చికిత్స ద్వారా పిల్లలు కన్నా తల్లిదండ్రులతో ఈనెల 9వ తేదీన హైదరాబాద్ లో బేబీ మీట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఫెర్టీ 9 మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సి. జ్యోతి వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సినీ నటి స్నేహ హాజరవుతున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన లోగో ను గురువారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో ఫెర్టీ 9 వైద్యుల బృఎందంతో కలిసి డాక్టర్ జ్యోతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ ఫెర్టీ9 నుండి మీకు కొన్ని ఉత్తేజకరమైన వార్తలను అందించడం ఆనందంగా ఉందన్నారు. సంతానోత్పత్తి, పునరుత్పత్తి ఆరోగ్యానికి అంకితమైన క్లినిక్గా, పేరెంట్హుడ్ వైపు ప్రయాణం ఆనందదాయకంగా, సవాలుగా ఉంటుందని అర్థం చేసుకున్నామన్నారు. ఫెర్టీ9 గత 10 సంవత్సరాలుగా బహుళ జంటల పేరెంట్హుడ్లో చురుకుగా ఉంది. ప్రతి ప్రయాణం ప్రత్యేకమైనది. డిసెంబర్ 9న జరిగే ఫెర్టీ 9 బేబీ మీట్ వేడుకను ప్రకటించడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఈ ఈవెంట్ తల్లిదండ్రులు, త్వరలో కాబోయే తల్లిదండ్రులు ఒకచోట చేరడానికి, వారి అనుభవాలను పంచుకోవడానికి సహాయక నెట్వర్క్ను రూపొందించడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుంది. సంతానోత్పత్తి కమ్యూనిటీని రక్షించడానికి, ప్రతి క్లినిక్ ల్యాబ్ల యొక్క అత్యంత నాణ్యతను కలిగి ఉండాలన్నారు. ఫెర్టీ9 లోని ల్యాబ్లలో సిస్టమ్లను ప్రవేశపెట్టడం ద్వారా ఏపీ, తెలంగాణ ఈ సిస్టమ్ 247 ల్యాబ్లను పర్యవేక్షించడంలో సహాయపడుతుంది. ఏదైనా లోపం సంభవించినట్లయితే బృఎందానికి తెలియజేస్తుంది. ఇది మీ స్తంభింపచేసిన పిండాల భద్రతను నిర్ధారిస్తుంది. చికిత్స యొక్క విజయవంతమైన రేటును భారీగా మెరుగుపరుస్తుంది. ఉత్తమ సేవలను అందించడానికి మాత్రమే పరిమితం కాకుండా మా రోగులు, మార్గదర్శకత్వం కోసం చూస్తున్న ప్రతి వ్యక్తి గురించి కూడా మేము చాలా శ్రద్ధ వహిస్తాం. మా అనుభవజ్ఞులైన వైద్యులతో ఉచిత సంప్రదింపులను ఉచితంగా అందిస్తాం. ఉచిత అల్ట్రాసౌండ్ స్కాన్, ఏ. హెచ్.ఎం. టెస్ట్ అండాశయ నిల్వ యొక్క కీలక సూచిక. మీ సంతానోత్పత్తి సామర్థ్యాన్ని అంచనా వేయడంలో ఈ పరీక్ష అమూల్యమైనది. పురుషుల వంధ్యత్వ పరీక్ష కోసం కాంప్లిమెంటరీ వీర్య విశ్లేషణను అందిస్తున్నాం. ఫెర్టీ9 వద్ద, మీ సంతానోత్పత్తి ప్రయాణంలో ప్రతి అడుగు ప్రాముఖ్యతను మేము అర్థం చేసుకున్నాం. మేము కేవలం వైద్య నైపుణ్యాన్ని అందించడమే కాకుండా ప్రోత్సాహాన్ని పొందగల సహాయక వాతావరణాన్ని కూడా అందించడానికి సిద్ధంగా ఉన్నాం. మంచి ఆరోగ్యం, తల్లిదండ్రుల కోసం మీ ప్రయాణంలో ప్రతి మైలురాయిలో మేము మీతో కలిసి ఉంటామన్నారు.

# అనే.. నేను


























# ఎమ్మెల్యే మాధవరంకు మూసాపేట సగర సంఘ సభ్యుల అభినందనలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులుగా మూడోసారి భారీ మెజార్టీతో విజయం సాధించిన మాధవరం కృష్ణారావును

మూసాపేట సాగర సంగం సభ్యులు గురువారం ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సగర సంగం సభ్యులు శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ సగర (ఉప్పర) సంఘం అధ్యక్షులుగా డి.లోకేష్ సాగర్ ,ప్రధాన కార్యదర్శిగా ఎం. జానకిరామ్ సాగర్, కోశాధికారి ఏ. రవి సాగర్, మాజీ ప్రధాన కార్యదర్శి మొడల శ్రీనివాస్ సాగర్, రాజు సాగర్ తో పాటుగా సగర సంఘం నేతలు కలిశారు. అనంతరం మూసాపేట సాగర సంగం ఆధ్వర్యంలో స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేశారు. గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకట్రాములు సాగర్ ఆధ్వర్యంలో ఏర్పడిన స్టీరింగ్ కమిటీ సభ్యులుగా ఏ. సీతారామయ్య సగర, ఏం. కురుమూర్తి సగర ,ఎస్ పి. వెంకటేష్ సగర, ఏ. కృాఎష్ణ సగర, ఏ. ఓం నారాయణ సగర, ఏం. వెంకటయ్య సగర, జి. వెంకటయ్య సగర, పి దామోదరయ్య సగర, ఏ. వెంకట్రాములు సగర, డి. బాబు సగర, ఆర్ నర్సింహసగర తదితరులు నియమితులయ్యారు.

# అయ్యప్ప భక్త సమాజం ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామి పూజలు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ మెట్టుగూడ లోని అయ్యప్ప భక్త సమాజ్ ఆధ్వర్యంలో స్వామి ఘనంగా పూజలందుకుంటున్నాడు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కె.పి. రవీంద్రన్ మాట్లాడుతూ దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 17న లక్ష అర్చన పూజ ఘనంగా నిర్వహిస్తామని, 24న మహా అన్నదాన ప్రసాదం సుమారు 5000 మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చివరి రోజు స్వామి వారిని అంబారీ పైన చిలకలగూడా రైల్వే క్వాటర్స్ నుండి, సీతాఫలమండి మీదుగా కేశవనగర్ అయ్యప్ప స్వామి దేవస్థానం వరకు మేళ తాళాలతో భక్తుల ఆటపాటల నడుమ భక్తి తో ఊరేగింపు కార్యక్రమం చేపడుతామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కె. రాజేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# భగవద్గీత పోటీల గోడ పత్రిక ఆవిష్కరణ

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃతిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ దర్మ ప్రచార పరిషత్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో 2023వ సంవత్సరం గీతా జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకొని భగవ ద్గీత కంతస్త పోటీలను నిర్వహిస్తున్నారు. అందుకు సంబందించిన గోడ పత్రికను హై కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. చంద్రకుమార్ తో కలిసి తిరుమల తిరుపతి హిందూ ధర్మ ప్రచార మండలి సభ్యులు టి. సురేందర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ రిలాక్షేషన్ ట్రస్టు వ్యవస్థాపకులు విజయ ప్రతాప్ మహారాజ్, అమర్నాద్‌యాదవ్, గౌని శేఖర్ పాల్గొన్నారు. పోటీలలో భాగంగా 6,7 తరగతిల విద్యార్దులు జూనియర్స్ గాను, 8,9వ తరగతి విద్యార్ధులు సీనియర్స్ గ్రూపుగాను, సంపూర్ణ భగవద్గీత 7 వందల శ్లోకాలు 18 సంవతసరాల లోపు వారు జూనియర్స్ గ్రూపులను 18 సంవత్సరాల పైబడిన వారికి సీనియర్స్ గ్రూపు గాను పోటీలు నిర్వహించడం జరుగతుందని, 6 నుండి 9వ తరగతి విద్యార్దులకు మూడవ అధ్యాయం కర్మయోగము నందు ఒకటి నుండి 30 శ్లోకముల యందు పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా నిర్వామకులు తెలిపారు. ఈ భగవద్గీత కంతస్థ పోటీలు 8వ తేదీన నేతాజీ



గురుదేవ్ గురుకుల్ హై స్కూల్ తాండూర్ వికారాబాద్ నందు 11 వ తేదీన, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎస్‌కెడినగర్‌లోని డి.పి.ఎస్ స్కూల్‌లో, 14వ తేదీ డిసెంబర్ నెలలో కుత్బుల్లాపూర్‌లోని వేణుగోపాలస్వామి దేవాల యంలో పోటీలు జరుగుతాయని, అన్నిపోటీలు కూడా తొమ్మిది గంటల నుండి ప్రారంభమవు తాయని నిర్వాహకులు తెలిపారు. ఈ భగవద్గీత కంతస్థ పోటీల కరపత్రముల గోడపత్రిక ఆవిష్కర ణ కార్యక్రమం జరిగిందని హిందూ ధర్మ ప్రచార పరిషత్ తిరుమల తిరుపతి దేవస్థానములు హైదరాబాద్ సహాయ కార్యనిర్వాహణాధికారి చతుర్వేదుల సత్యనారాయణ, ప్రాజెక్టు ఆఫీసర్ విజయలక్ష్మి, ప్రోగ్రామ్ అసిస్టెంట్ గూడూరు హరినాద్, కనకయ్య తెలిపారు. భగవద్గీత శ్లోక కంతస్థ పోటీలలో కూడా పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా వారు కోరారు

# దేవిరెడ్డికి గంగం శివశంకర్ శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా మరోసారి గెలుపొందిన దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి పతంజలి యోగా సేవా సమితి అధ్యక్షులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంగం శివశంకర్ శుభాకాంక్షలు తెలిపారు. పతంజలి యోగా సేవా సమితి యోగా గురువు శ్రీనివాస్, కార్యదర్శి యాదయ్య, డాక్టర్ శూలపాణి తదితరులతో కలిసి ఎమ్మెల్యేను కలిసిన శివశంకర్ దేవిరెడ్డికి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటు ప్రజా సమస్యల పరిష్కారం కోసమ పరితపించే ఎమ్మెల్యే దేవిరెడ్డి నేతృత్వంలో ఎల్బీనగర్ మరింత అభివృద్ధి సాధిస్తుందని ఈ సందర్భంగా శివశంకర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

## బిఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం, మేజర్న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బాలాజీనగర్ సాయిబాబా దేవాలయం నుంచి దుర్గా సాయినగర్ వరకు వేస్తున్న సిసి రోడ్డు పనులను ఎఇ రాకేష్‌తో కలిసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పరిశీలించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని చేస్తున్న అభివృద్ధి పనులు మన్నికగా ఉండాలని ఈ సందర్భంగా కార్పోరేటర్ సూచించారు. కార్యక్రమంలో బాలాజీనగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి ముడుపు సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.

# కొత్త ప్రభుత్వంలో ప్రజలు కోల్పోయిన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లభిస్థాయి

### భావ ప్రకటనకు ఏర్పడ్డ ఆటంకాలు తొలగిపోతాయి

### ప్రజా ప్రభుత్వం ఆవిష్కరణ కల సాకారం అవుతుంది

### ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ ఆశాభావం

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃతెలంగాణలో లో నూతనంగా ఏర్పాటు అయిన కొత్త ప్రభుత్వానికి ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ ప్రతినిదులు శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా ఏర్పాటయిన మంత్రి మండలి ప్రజలతో సజీవ సంబంధాలు కలిగిన సీనియర్ నాయకులతో ఏర్పాటు కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ప్రమాణ స్వీకారోత్సవంలో సమాజంలోని అన్ని వర్గాలకు భాగస్వాములను చెయ్యడం, ముఖ్యంగా తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమ కారులకు, మేధావి వర్గానికి పెద్ద పీట వేయడం బహుదా ఆహ్వానించదగ్గ విషయమని వారు పేర్కొన్నారు. కొత్త ముఖ్యమంత్రి సంకల్పం, నేర్పరితనం, మంత్ర వర్గ కూర్పులోనే బయట పడిందని, ఇంతకాలం తెలంగాణలో పలు ప్రజా సమూహాలు కోల్పోయిన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు తిరిగి లభిస్థాయని, భావ ప్రకటనకు ఏర్పడ్డ ఆటంకాలు తొలిగి పోతాయన్న ఆశలు చిగురించాయని పెన్షనర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానం చేసిన ప్రజా ప్రభుత్వం ఆవిష్కరణ కల సాకారం అవుతుందన్న విశ్వాసం మంత్రి మండలి కూర్పుతోనే సిద్దించిందని, ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎంప్లాయి ఫ్రెండ్లీ, పెన్షనర్స్ ఫ్రెండ్లీ అన్నది గతంలో పలు సార్లు నిరూపితమయిందని, ఈ మధ్య హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని తీసుకున్న నిర్ణయంతో ఆ నమ్మకం బలపడిందన్నారు. ఉద్యోగులు, పెన్షనర్ల పట్ల ఆ సానుకూల వైఖరి కొనసాగిస్తు వారికి న్యాయంగా సమకూర వలసిన ప్రయోజనాలు సకాలంలో అందేటట్లు ప్రభుత్వం వైపు నుండి చర్యలు ఉంటాయని ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ సెక్రటరీ జనరల్ డి. సుధాకర్, ఆర్దిక కార్యదర్శి ఏ. రాజేంద్రబాబులు ఆశాభావం వ్యక్తం చేశారు. తమ హక్కుల గురించి నిలబడడంతో పాటు సమాజం పట్ల మా బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తామని, మా పెన్షనర్ల అండ ప్రభుత్వానికి సంపూర్ణంగా ఉంటుందని ఈ సందర్భంగా ఆల్ ఇండియా స్టేట్ ఫెన్షనర్స్ ఫెడరేషన్ ప్రతినిధులుగా హామీ ఇస్తున్నట్లు వారు తెలిపారు.



బాలల నృత్యం మనోహరం : శృంగేరి మఠం (నల్లకుంట)లో శ్రీఆకాంక్ష చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కార్తీకమాసాన్నిపురస్కరించుకుని బాలలచే సంప్రదాయ నృత్యప్రదర్శన నిర్వహించారు. రమావాణి నృత్యగురువు, ఆధ్యాత్మికప్రచారకురాలు డా.కేవీ కృష్ణకుమారి, శ్రీఆకాంక్ష వ్యవస్థాపకురాలు పాలపర్తి సంధ్యారాణి ఈ కార్యక్రమంలో పాల్గొని బాలలను అభినందించారు. బాలల నృత్యం మనోహరంగా సాగింది

**-ముషీరాబాద్,మేజర్న్యూస్**



భువనగిరి శ్రీ ఎల్లమ్మ తల్లి నీ దర్శించుకొని మేర్పెట్ హౌసింగ్ బోర్డు డివిజన్ కి చెందిన శంకర్ గారి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి . ఈ పూజా కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జీఎస్ఐటీఐ ఆవిర్భావ దినోత్సవం - 48వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సంస్థ



హయత్ నగర్, మేజర్ న్యూస్: జీఎస్ఐటీఐ శిక్షణా సంస్థ డిసెంబర్ 7, 1976న ప్రారంభించి విజయవంతంగా 47 ఏండ్లుగా భూవైజ్ఞానిక సంబంధిత విషయాల్లో శిక్షణ ఇస్తూ 48 వ సంవత్సరంలోకి అడుగు పెడుతుందని ప్రజా సంబంధాల అధికారి, డాక్టర్ మల్లేశ్ గంజి తెలిపారు. గురువారం భారతీయ భూవైజ్ఞానిక సర్వే శిక్షణా సంస్థ (జీఎస్ఐటీఐ) 48వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డా.మాథ్యూ జోసెఫ్ నేతృత్వంలో నాగోల్ బండ్లగూడలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ జనరల్ (రిటైర్డ్) డా. ఎన్. కుటుంబరావు, అదనపు డైరెక్టర్ జనరల్ సి. హెచ్. వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కాగా, డైరెక్టర్ జనరల్ జనార్దన్ ప్రసాద్ ఆన్లైన్ ద్వారా పాల్గొని జీఎస్ఐటీఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, డ్రోన్ టెక్నాలజీ, లిడార్ వంటి అధునిక రంగాల్లో శిక్షణను అందిస్తుందన్నారు. రిటైర్డ్ డైరెక్టర్ జనరల్ కుటుంబరావు మాట్లాడుతూ హైదరాబాద్లోని జీఎస్ఐటీఐ ప్రధాన కార్యాలయం, ఫీల్డ్ ట్రైనింగ్ సెంటర్లు, దేశవ్యాప్తంగా ఉన్న ప్రాంతీయ శిక్షణా విభాగాలు కొత్తగా రికట్ అయిన జియో సైంటిస్టకు శిక్షణనిస్తాయి, జీఎస్ఐ ఉద్యోగులకు అధునాతన శిక్షణను అందిస్తాయని తెలిపారు. అదనపు డైరెక్టర్ జనరల్ హెచ్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గతంలో జీఎస్ఐటీఐ కి 5 ఏండ్ల పాటు హెచ్వోడీగా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని, ఈ సంస్థ అభివృద్ధిలో భాగమైనందుకు గర్వంగా ఉందన్నారు. డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డా. మాథ్యూ జోసెఫ్ మాట్లాడుతూ కొత్తగా రికట్ చేసిన జియోసైంటిస్టు, జిఎస్ఐ ఉద్యోగులకు మాత్రమే కాకుండా దేశంలోని జియోసైంటిఫిక్ కమ్యూనిటీకి చెందిన అనేక ఇతర సంస్థలకు కూడా శిక్షణను అందించనున్నట్లు పేర్కొన్నారు. వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో శిక్షణా సంస్థ అధ్యాపకులు, అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సోనాలికా 1 లక్ష ట్రాక్టర్ అమ్మకం



హైదరాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశపు నంబర్ 1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ సోనాలికా ట్రాక్టర్స్ నిజంగా వ్యవసాయ కార్యకలాపాలలో శ్రేష్టతను అందిస్తుందని మరియు హెవీ డ్యూటీ ట్రాక్టర్ పోర్ట్ఫోలియోతో రైతులకు పురోగతిని నిర్ధారిస్తుందని నమ్ముతుంది. ప్రతి నేల రకానికి కస్టమైజ్డ్ ట్రాక్టర్లను అభివృద్ధి చేసిన కంపెనీ నవంబర్ '23 లో అత్యధికంగా 16.3% మార్కెట్ వాటాను సాధించింది. సోనాలికా నవంబర్ మొత్తం 12,891 ట్రాక్టర్ల అమ్మకాలను కూడా సాధించింది, ఇది నవంబర్ 22 లో విక్రయించిన 10,464 ట్రాక్టర్లతో పోలిస్తే అత్యధికంగా 23% వృద్ధిని సాధించింది. దీనితో, సోనాలికా నవంబర్'23 లో పరిశ్రమ వృద్ధిని కూడా అధిగమించింది మరియు వరుసగా 7 వ సంవత్సరంలో 1 లక్ష ట్రాక్టర్ అమ్మకాల మార్కును అధిగమించింది. పండుగ సీజన్లో బుల్లిష్ కొనుగోళ్లు వంటి అనుకూల పరిస్థితులు, సోనాలికా సకాలంలో ఉత్పత్తి లభ్యత మరియు ఆదర్శవంతమైన ఉత్పత్తి మిశ్రమం కంపెనీ తన తాజా మైలురాయిని సాధించడానికి దోహదపడ్డాయి. వేగవంతమైన వ్యవసాయ వృద్ధి మరియు రైతుల ప్రగతిశీల భవిష్యత్తును రూపొందించడంలో కంపెనీ యొక్క నిబద్ధతను ఈ కొత్త నక్షత్ర పనితీరు ప్రతిబింబిస్తుంది. సోనాలికా ట్రాక్టర్స్ ప్రస్తుతం 15+ లక్షల రైతు కుటుంబంగా ఉంది మరియు సంవత్సరాలుగా, ఈ బ్రాండ్ తన హెవీ డ్యూటీ ట్రాక్టర్లపై రైతుల నమ్మకాన్ని క్రమంగా పెంచుకుంటూ ముందుకు సాగుతోంది. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రామన్ మిట్టల్ మాట్లాడుతూ, నవంబర్ 23 లో పరిశ్రమలో అత్యధికంగా 23% వృద్ధితో పాటు మా గరిష్ట 16.3% మార్కెట్ వాటాను సాధించినందుకు మేము సంతోషిస్తున్నాము మరియు పరిశ్రమ వృద్ధిని (2%) అధిగమించడం కొనసాగించాము. దీంతో కేవలం 8 నెలల్లోనే లక్ష ట్రాక్టర్ల అమ్మకాల మార్కును అధిగమించాం. మొత్తం రైతు సమాజం పట్ల సోనాలికా యొక్క సమగ్ర దృక్పథం యొక్క ఫలితమే ఈ కొత్త రికార్డ్ పనితీరు. ట్రాక్టర్ పరిశ్రమలో పోటీ వాతావరణం ఉన్నప్పటికీ పరిశ్రమ వృద్ధిని అధిగమించడం, మా ట్రాక్టర్లు అత్యంత తగిన సాంకేతిక పరిజ్ఞానంతో సరైన ధరను కలిగి ఉండటం మరియు మా విస్తృత డీలర్ నెట్వర్క్ ద్వారా వారి సౌకర్యవంతమైన ప్రదేశంలో అందుబాటులో ఉంచినందుకు రైతుల నమ్మకాన్ని గెలుచుకుందిఅని అన్నారు.

# స్టేట్ టైగర్‌కి యంగ్ టైగర్ శుభాకాంక్షలు

**తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని ఇంటివద్ద కలిసి అభినందనలు తెలిపిన నవీన్ యాదవ్**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ లో రేవంత్ రెడ్డి ఇంటివద్ద జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నవీన్ యాదవ్ కలిసి అభినందనలు తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి కి ఎల్లప్పుడూ జూబ్లీహిల్స్ ప్రజలు అండగా ఉంటారని, రాష్ట్రాభివృద్ధిలో తమ వంతు కృషి అందిస్తామని నవీన్ యాదవ్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి సహాయ సహకారాలు అందించాలని నవీన్ యాదవ్ విజ్ఞప్తి చేసారు.

# అంబేద్కర్ అణగారిన వర్గాల గొంతుక

## ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః భారత రాజ్యాంగ పితామహుడు డా. భీం రావు రంజీ అంబేద్కర్ అణగారిన వర్గాల గొంతుక అని, సమాజంలో సామాజికంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేశారని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ కొనియాడారు. సామాజిక న్యాయం సృష్టికర్త డా. బిఆర్. అంబెడ్కర్ 67వ వర్ధంతి సందర్భంగా గురువారం హైదరాబాద్, ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబెడ్కర్ విగ్రహానికి డాక్టర్ దిడ్డి సుధాకర్, ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, డా. అంబేద్కర్ చెప్పిన సూత్రాలను పాటిస్తామని ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాలకు విద్య, అధికారం లభించిన తర్వాత బానిసత్వం, అన్యాయం నిర్మూలించబడుతుందని అంబేద్కర్ విశ్వసించారని పేర్కొన్నారు. డాక్టర్ అంబేద్కర్ పిల్లలను స్వతంత్రులుగా మార్చడానికి వారికి మంచి విద్యను అందించాలని కలలు కన్నాడని, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వం అంబెడ్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందని, నిరుపేద కుటుంబాల పిల్లలకు విద్యనందించేందుకు అంకితభావంతో వ్యవహరిస్తోందని అయన తెలిపారు. సామాజికంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన బాబా సాహెబ్ అంబెడ్కర్ బోధనలను అనుసరించే ఏకైక పార్టీ దేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ మాత్రమే అని అయన అన్నారు. భారతదేశ సామాజిక మరియు రాజకీయ దృశ్యాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన దూరదృష్టి గల అంబెడ్కర్ వంటి నాయకుడి జీవితం మరియు సేవలను ప్రజలందరూ స్మరించుకోవలసిన అవసరం ఉందని డాక్టర్ దిడ్డి సుధాకర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆప్ మహిళా విభాగం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి హేమ జిల్లోజు, నర్సింగ్ యమునా గౌడ్, ఆర్థిక కార్యదర్శి మంచాల శ్రీకాంత్, వికలాంగుల కమిటీ అధ్యక్షులు దర్శనం రమేష్, అధికార ప్రతినిధి జావీద్ షరీఫ్, నేతలు శ్రీనివాస్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దేవిరెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి పలువురు నాయకులు, కుల సంఘాల సభ్యులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని యాదవ సంఘం సభ్యులు, కులస్తులు బీఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు గడ్డం బాలకృష్ణ యాదవ్, వెంకటేశ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# డిప్యూటీ సీఎంను కలిసిన నాయకులు



హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ డిప్యూటీ సీఎం, రెవెన్యూ శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్కను పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం హయత్ నగర్ పరిధిలోని మునుగనూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దర్శన్ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్యే దేవిరెడ్డిని కలిసిన ముదిరాజ్ సంఘం సభ్యులు



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని గురువారం హయత్ నగర్ పరిధిలోని ముదిరాజ్ సంఘం సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని ముదిరాజ్ సంఘం సభ్యులు, కులస్తులు బీఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు లక్ష్మణ్, సందీప్, మధు, రాధిక, మధు తదితరులు ఉన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి క్షీరాభిషేకం



హయత్ నగర్, మేజర్ న్యూస్: నూతనంగా ప్రమాణ స్వీకారం చేస్తున్న తెలంగాణ రెండో సీఎంగా రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ క్షీరాభిషేకం చేశారు. గురువారం తారామతిపేట, తట్టిన్నారం గ్రామస్తులు క్షీరాభిషేకం చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు అభివృద్ధి పథకాలను ముందుకు తీసుకురావాలని పేదలను ఆదుకోవాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మబ్బు మైసమ్మ, సంపూర్ణ, బలమని, ధనమ్మ, సురేఖ, విజయ, చంద్రకళ, మంగ, కలమ్మ, బలమ్మ, లక్ష్మమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ రాయబారం

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ కల్పనా కళానికేతన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో శ్రీకృష్ణరాయబారంలో శయన దృశ్యం ను ప్రదర్శించారు. కల్పనా కళానికేతన్ వ్యవస్థాపకులు డి.జంగయ్య గౌడ్,సాంబశివారెడ్డి ఈ పద్యనాటకంలోనటించారు.ఎంకేరాము–రసమయి, పి.శ్రీనివాసరావు,శ్రీదేవి తదితరులు అతిథులుగా పాల్గొన్నారు.జంగయ్యగౌడ్‌ను ప్రదర్శించారు.

# గడీల పాలన అంతం- సుస్థిరపాలనకు స్వాగతం

- ఇకనుంచి ప్రగతి భవన్ అందరిది
- ఆరు గ్యారెంటీలపై తొలి సంతకం- ప్రజాపాలనకు సంకేతం
- హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం దశాబ్ద కాలం పాటు కుటుంబ పాలన కబంధహస్తాల్లో బందీగా ఉందని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం విముక్తి కల్పించిందని హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డి అన్నారు. నేటి నుంచి గడీల పాలన అంతమైందని , బంగారు తెలంగాణ కల సహకాం మైనట్లేనని అన్నారు. తాముపాలకులం కాదని తెలంగాణ ప్రజల సేవకులమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం నాలుగు కోట్ల మంది ప్రజానీక సంక్షేమానికి భరోసా కల్పించినట్లేనని పేర్కొన్నారు. మేనిఫెస్టోలో పెట్టిన విధంగా నేడు ప్రమాణ స్వీకారం అనంతరం తొలి సంతకం ఆరు గ్యారెంటీ లపై పెట్టడం తో పాటు తెలంగాణ తొలి జాబ్ కార్డును మాట ఇచ్చిన రజనీకి రెండో సంతకంగా నియామక పత్రాన్ని అందజేయడం కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు నిదర్శనం అన్నారు. పోరాటాలతో ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ త్యాగాలే పునాదులుగా స్వరాష్ట్రం ఏర్పడిన పదేళ్లుగా నిరంకుశత్వాన్ని ప్రజలు మౌనంగా భరించారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకే ఇందిరమ్మ రాజ్యం వచ్చిందనీ, నేటితోరాష్ట్రానికి పట్టిన పీడ వదిలిందనీ హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇవాళ స్వేచ్ఛ వచ్చింది. ప్రగతి భవన్ పేరును జ్యోతిరావు పూలే ప్రజా భవన్ గా పేరు మార్చడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రజా దర్బార్ ను నిర్వహించటం శుభ పరిణామం అన్నారు. ప్రగతి భవన్ ఇనుప కంచెలను బద్దలు కొట్టి రాష్ట్ర ప్రజలు ఎప్పుడైనా అందులోకి రావొచ్చని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలకు ఇవాళ స్వేచ్ఛభించిందన్నారు. ప్రభుత్వంలో ప్రజలభాగస్వాములుగా ఉంటారనీ, తెలంగాణను అభివృాఎద్ధి, సంక్షేమ రాజ్యంగా తీర్చిదిద్దే బాధ్యత కాంగ్రెస్ పార్టీ భుజస్కందాలపై వేసుకొని ప్రజాభీష్టం మేరకు పాలన అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలువు కోసం పోరాడిన కార్యకర్తల కష్టాన్ని, శ్రమను అరిష్టానంమర్చిపోదని, గత ప్రభుత్వం నిర్లక్ష్యానికి గురైన విద్యార్థి, నిరుద్యోగ, అమర వీరుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందనీ శశిదర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డికి టీజీవో సంఘం నాయకుల శుభాకాంక్షలు

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణం స్వీకారం చేసిన నేపథ్యంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా నేతలు శుభాకాంక్షలు తెలిపారు. ఆ శాఖ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో వారు మాట్లాడారు. నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వానికి తమ సంఘం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా కష్టపడి పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా టిజీవో అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.బి. కృష్ణా యాదవ్, కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, కార్యవర్గ సభ్యులు శ్రీనేష్, ఏంజుల రెడ్డి, మంచాల రవీందర్, స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.



# వినఆర్ విజెఐఈటిలో క్రీడోత్సవం







నిజాంపేట్ మేజర్ న్యూస్ : వివఆర్ విజ్ఞానజ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో గురువారం 15 అఖిల భారత ఓపెన్ ఇంజనీరింగ్ కాలేజీయేట్ స్పోర్ట్స్ ఫెస్ట్ ప్రారంభమైంది. ఈ స్పోర్ట్స్ ఫెస్ట్కు ప్రపంచ స్కేటింగ్ ఛాంపియన్ అర్జున పురస్కార గ్రహీత వై.అనూప్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత క్రమశిక్షణ, కఠోర శ్రమతో తగినంత ప్రతిభ ఉండే క్రీడల్లో రాణించి అవకాశం ఉందన్నారు. గతంలో కంటే ప్రస్తుతం క్రీడల్లో ఎక్కువ అవకాశాలు ఉన్నాయని, పట్టుదలతో శ్రమిస్తే అనుకున్న గమ్యాన్ని చేరవచ్చని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో పాల్గొనాలని, కళాశాల స్థాయి, రాష్ట్రస్థాయిని దాటి జాతీయ స్థాయికి చేరుకునేలా తమ క్రీడా పందాన్ని మలుచుకోవాలని సూచించారు. విజ్ఞాన జ్యోతి జనరల్ సెక్రెటరీ జె.ఎస్.రావు క్రీడాకారులకు స్వాగతం పలుకుతూ గెలుపోటములు క్రీడల్లో సహజమని, ప్రతి ఒక్కరూ తమ స్థాయికి తగ్గట్టుగా పోటీపడాలని అన్నారు. ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి ఆటల్లో పాల్గొనాలన్నారు. కాలేజ్ ప్రిన్సిపల్ సిడి నాయుడు ప్రసంగిస్తూ జయాపజయాలకు అతీతంగా క్రీడా స్ఫూర్తితో అన్ని కళాశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. డైరెక్టర్ ఫర్ అడ్వర్టైజ్మెంట్ బి చెన్నకేశవరావు మాట్లాడుతూ శారీరిక ఆరోగ్యంతో పాటు మానసిక బలం కూడా ముఖ్యమని, క్రీడాకారులంతా రెండిటి మీద ధృాఎష్టి పెట్టాలని ఉద్బోధించారు.



### ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి
## ప్రభుత్వంపై ఒత్తిడి చేయండి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : టీఎస్ ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు యూనియన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. గురువారం హిమాయత్ నగర్ లోని మఖ్దూమ్ భవన్ లో ఎమ్మెల్యేను కలిసిన ఉద్యోగులు తమ సమస్యలు వివరించారు. తమ సమస్యలు పరిష్కారం కోసం అండగా నిలుస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఎస్. బాబు, ప్రధాన కార్యదర్శి ఈ. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం కార్యక్రమానికి హాజరైన బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :నగరంలోని లాల్ బహదూర్ శాస్త్రి స్టేడియంలో గురువారం జరిగిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇతర మంత్రుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తో పాటు ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీని, రాహుల్ గాంధీని కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు.

## 'సీతక్క'కు మంత్రి పదవి పట్ల హర్షం

### నేషినల్ ట్రైబల్ ఫెడరేషన్ ఏపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పద్మజ



ముషీరాబాద్,మేజర్న్యూస్ః తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజానాయకురాలు ,ధీరవనిత సీతక్కకు మంత్రిపదవి ఇవ్వడం పట్ల నేషినల్ ట్రైబల్ ఫెడరేషన్ ఏపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పద్మజ హర్షం వ్యక్తం చేసారు.సీతక్క గిరిజనసమాజానికి ఆణిముత్యమని,ఆమె సేవలు గొప్పవని అన్నారు.ఆదివాసి ముద్దుబిడ్డ సీతక్క మంత్రిగా ఆదివాసీల సంక్షేమానికి నూరుశాతం కృషిచేసి బంగారుభవిష్యత్తును ఇవ్వాలని ఆమె కోరారు. సీతక్క మానవతామూర్తి అని ఈ స్థాయికి ఎదిగిన ఆమెకు పద్మజ అభినందనలు తెలిపారు.సీతక్క కు ఉన్న గిరిజనప్రేమ కు ప్రతి గిరిజనుడు ఫిదా అవుతారని అన్నారు. నిస్వార్థమైన సీతక్క ప్రజాజీవితమే సీతక్కను అత్యున్నత స్థితికి తీసుకువ చ్చింని పద్మజ పేర్కొన్నారు. సీఎం రేవంత్రెడ్డి ఓ దివ్యాంగురాలికి ఉద్యోగం ఇవ్వడం పట్ల పద్మజ అభినందించారు.సీఎం రేవంత్రెడ్డి ప్రజాస్వామ్యానికి నిలువెత్తురూపంగా ఉన్నారని అభినందించారు. ప్రజాసంక్షేమపాలనకు శ్రీకారం చుట్టడం,రేవంత్రెడ్డి గొప్ప సీఎం అని తెలంగాణ రాష్ట్రం చేసుకున్న భాగ్యమన్నారు. చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో సీఎం తెలంగాణలో సుస్థిర పాలన కొనసాగించాలని నేషినల్ ట్రైబల్ ఫెడరేషన్ ఏపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు చేవూరి పద్మజ (డిస్ట్రిక్ట్ ఎక్స్టెన్షన్ మీడియా ఆఫీసర్ కర్నూల్ ) శుభాకాంక్షలు తెలిపారు.

# సీఎం రేవంత్ ప్రమాణ స్వీకారానికి హాజరైన జగదీశ్వర్ గౌడ్, సత్యం శ్రీరంగం

- ప్రజలకు సేవలు అందించే కాంగ్రెస్ ప్రభుత్వం
- బడుగు బలహీన వర్గాల ఇందిరమ్మ రాజ్యం
- ఉద్యమకారులకు గుర్తింపు ఉంటుంది
- శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్
- టీపీసీసీ అధికార ప్రతినిధి, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ కోఆర్డినేటర్



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో అసలు సిసలైన పేద ప్రజల ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని శేరి లింగంపల్లి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన జగదీశ్వర్ గౌడ్, టీపీసీసీ అధికార ప్రతినిధి, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఎన్నికల కోఆర్డినేటర్ సత్యం శ్రీరంగం స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పదవీ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారు హాజరయ్యారు. తెలంగాణ సీఎం గా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డికి అభినందించిన అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనిని, తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత టిఆర్ఎస్ అధికారంలోకి వస్తే అధికారం అహంకారంతో అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయకుండా తెలంగాణ ఉద్యమకారులను అణిచివేశారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమకారులు ప్రత్యేక రాష్ట్రం కోసం సమైక్యవాద ప్రభుత్వంలో అవమానాలు ఎదుర్కొన్న దానికంటే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో కొనసాగిన ప్రభుత్వంలో ఉద్యమకారులపై అణిచివేత ధోరణి జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆయంలో తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు పథకాలపై సీఎం రేవంత్ రెడ్డి సంతకం చేసిన సందర్భాన్ని గుర్తు చేస్తూ త్వరలోనే ఆ పథకాలు అమలవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పేద ప్రజల కోసం పనిచేసే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించిన తెలంగాణ ప్రజలకు సత్యం శ్రీరంగం, జగదీశ్వర్ గౌడ్ లు కృఎతజ్ఞతలు తెలిపారు.

## మూడు రాష్ట్రాల్లో జరిగిన సాధారణ ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయం సాధించడం ఎంతో ప్రశంసనీయం- ముజకరి మధుసూదన్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః రాజస్తాన్,మధ్యప్రదేశ్,ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బి.జె.పి. పార్టీ అఖండ విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీ పరాజయం పాలయిందని,అక్కడి రాష్ట్ర ప్రజలు బి.జె.పి. పార్టీని ఎంతో ఆదరిస్తున్నారనే విషయం ఈ ఎన్నికల్లో బి.జె.పి. సాధించిన అఖండ మెజారిటీయే తగిన సాక్ష్యమని బి.జె.పి. గోల్కొండ జిల్లా కార్యవర్గ సభ్యులు ముజకరి మధుసూదన్ అన్నారు. గురువారం ఉస్మాన్‌గంజ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముజకరి మధుసూదన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లోకూడ బి.జె.పి. పార్టీకి ఓటు బ్యాంకు మరింత పెరిగిందని, తమ పార్టీ 8 సీట్లను కైవసం చేసుకుందన్నారు. బి.జె.పి. పార్టీకి ప్రస్తుతం యువత ఎంతో ముందుకువచ్చి, బి.జె.పి. పార్టీని బలపర్చి,ఎన్నికల్లో తమ విలువైన ఓటును బి.జె.పి. పార్టీకే వేసి గెలిపించేందుకు ఎంతో ఉత్సాహం చూపుతున్నారన్నారు. బి.జె.పి. పార్టీ కేవలం మతం గురించే ఆలోచించదని, ప్రజల సాధక బాధలు,సమస్యల గురించికూడ ఎంతో దృష్టిని కేంద్రీకరిస్తుందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తిరిగి దేశానికి నరేంద్ర మోడియే భారత ప్రధానిగా హ్యాట్రిక్ రికార్డును సాధించడం తథ్యమని ఆయన జోస్యం పలికారు.

## రాజస్థాన్-మధ్యప్రదేశ్-ఛత్తీస్‌ఘడ్‌లో బిజెపి విజయంపట్ల హర్షం వ్యక్తం చేసిన బండారి రాధిక



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః గత కొన్ని రోజులక్రితం రాజస్తా న్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో బి.జె.పి. పార్టీ అధికారంలోకి రావడం ఎంతో అభినందనీయమని,ఈ మూడు రాష్ట్రాల ప్రజలు బి.జె.పి. పాలనకు పట్టంక ట్టడం ఎంతో ప్రశంసనీయమని బి.జె.పి. మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు బండారి రాధిక హర్షం వ్యక్తం చేశారు. గురువారం కార్వాన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బండారి రాధిక మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడి,బి.జె.పి. జాతీయ అధ్యక్షులు జె.పి. నడ్డా,కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాలు ఎంతో పకడ్బందిగా ఎన్నికల ప్రచారం నిర్వహించి, అక్కడి ప్రజలనుంచి ప్రత్యేక ఆదరణను చూరగొని,సాధారణ ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో బి.జె.పి. విజయఢంకా మ్రోగించడం జరిగిందన్నారు. దేశ ప్రజలందరు బి.జె.పి.పార్టీపట్ల ఎంతో ఆదరణను చూరగొంటున్నారని,వచ్చే పార్లమెంట్‌లో తిరిగి భారత ప్రధాని నరేంద్ర మోడి నాయకత్వంలోనే ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని,నరేంద్ర మోడి హ్యాట్రిక్ రికార్డును సాధించడం ఖాయమని ఆమె జోస్యం పలికారు. తెలంగాణ రాష్ట్రంనుంచి ఈసారి 8మంది ఏమ్మెల్యేలు ఎన్నిక కావడంపట్లవారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు, రాష్ట్రంలో తమ పార్టీకి ఎన్నికల్లో ఓటు బ్యాంకు మరింత పెరిగిందన్నారు.

## పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో నేరాలకు పాల్పడిన రౌడీషీటర్‌ను అరెస్టు చేసిన చిక్కడపల్లి పోలీసులు




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః నగ రంతోపాటు శివారు ప్రాంతాల్లోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో నేరాలకు పాల్పడిన ఓ రౌడీషీటర్‌ను గురువారం చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధి ంచిన పూర్తి వివరాలను ఇన్‌స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం..... కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లాలోని ఔరత్ తాలుకాలోని సంగ్‌నూర్ గ్రామానికి చెందిన ముందగల్ల సంతోష్ (35) ఆటో డ్రైవర్‌గా ప్రస్తుతం నగరంలోని గాంధీనగర్ న్యూబోయి గూడలోని జి.కె. కాలనీలో నివసిస్తున్నాడు, ఇతనిమీద ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఇతనిమీద 18 కేసులు నమోదు అయ్యావని,5 ఎన్.బి.డబ్ల్యు. కేసులుకూడ పెండింగ్‌లో ఉన్నాయని,ఇతనిమీద మూడు సార్లు పి.డి. యాక్టుకూడ ప్రయోగించడం జరిగిందని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఇతను పలు నేరాల కేసుల్లో జైలుకు వెళ్ళినప్పటికి అతనిలో ఏలాంటి మార్పు రావడంలే దని,ప్రధానంగా ఇతని మీద చిక్కడపల్లి, దుండిగల్,నల్లకుంట, మీర్‌పేట్, రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్లలోకూడ పలు క్రిమినల్ కేసులు నమోదు అయినట్లు ఇన్‌స్పెక్టర్ పేర్కొన్నారు. ఇతను తప్పిం చుకుని తిరుగుతున్నట్లు, తమ పోలీసులకు అందిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు అతన్ని బుధవారం అతన్ని అరెస్టు చేయడం జరిగిందని ఆయన చెప్పారు.

## కొత్త ఇంటికి వెళ్లడం అనేది జీవితంలో ఒక ప్రత్యేకమైన క్షణం

శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : కొత్త ఇంటికి వెళ్లడం అనేది జీవితంలో ఒక ప్రత్యేకమైన క్షణం అని, ఈ నూతన గృఎహంలో మీరు అనురాగం నిండిన ఆనందంతో, మధురమైన జ్ఞాపకాలతో, ఆ దేవుడి ఆశీస్సులతో సంతోషంగా గడపడాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ సంధ్య హన్మంతరావులకు నూతన గృఎహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేసారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మల్లంపేట్ లో జరిగిన కౌన్సిలర్ శామీర్ పేట్ సంధ్య హన్మంతరావు నూతన గృఎహప్రవేశ వేడుకల్లో కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు. .



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంలో వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ ఖైరతాబాద్ డివిజన్ పి విజయ రెడ్డి.
జూబ్లీహిల్స్/మేజర్ న్యూస్

## ఓపెన్ టాప్ జీప్‌లో కార్వాన్ నియోజకవర్గం ప్రజలకు అభివాదం చేసిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః కార్వాన్ నియోజకవర్గం ఏమ్మెల్యేగా మూడోసారికూడ అఖండ మెజారిటీని అందించినందుకుగాను, కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ ప్రత్యేకంగా ఓపెన్ టాప్ జీప్‌లో నియోజకవర్గంలోని బస్తీల్లో,కాలనీల్లో పర్యటించి ఓటర్లకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. తనను మూడోసారికూడ అఖండ మెజారిటీతో ఏమ్మెల్యేగా గెలిపించినందుకుగాను నియోజకవర్గం ప్రజల రుణంను మర్చిపోనని ఆయన చెప్పారు.

## సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి భారీగా ప్రజలు

వివిధ జిల్లాల నుండి సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి ప్రజలు భారీగా తరలి వచ్చారు.రేవంత్ రెడ్డి సీఎం గా ప్రమాణ స్వీకారం చేసేటప్పుడు జనాలు పెద్ద పెట్టున హర్ష ధ్వానాలు చేశారు.సేతక్క కు కూడా ప్రజల నుండి భారీ స్పందన వచ్చింది.బైట కూడా లోపల ఉన్నంత జనాలు ఉన్నారు.బైట పెద్ద స్క్రీన్స్ ఏర్పాటు చేశారు.ఈ స్క్రీన్స్ వద్ద ప్రజలు పెద్ద ఎ త్తు న గుమి గూడి ఆసక్తిగా చూడటం కన్పించింది.ప్రియమైన నేతలు కనిపించినప్పుడు ఆనందంతో చప్పట్లు కొడుతూ సంతోష పడటం కన్పించింది.లోపల గ్రౌండ్ అంతా నిండాక ఎవరినీ లోపలికి పోనీయలేదు.కానీ అగని జనాలు గోడలు దూకి లోపలికి వెళ్ళడం కన్పించింది.భారీగా విజయవంతం అయింది ఈ సభ.
ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్

# బెంగళూరులోని గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్




హైదరాబాద్, మేజర్ న్యూస్: వాటర్స్ కార్పొరేషన్ దాని కొత్త గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (జీసీసీ)ని ప్రారంభించింది, ఇది వేగవంతం చేయడానికి వ్యూహాత్మక పెట్టుబడి సాంకేతికత స్వీకరణ, ఆవిష్కరణ, డిజిటల్ పరివర్తన, వ్యాపార సామర్థ్యాల ద్వారావాటర్స్ గ్లోబల్ ఎంటర్ప్రైజ్లో పనిచేసే ప్రతిభావంతుల కేంద్రీకృాఎత కేంద్రం.వాటర్స్ ఇండియా జీసీసీ బెంగళూరు యొక్క ఆర్ఎంజెడ్ ఎకోవరల్డ్ టెక్నాలజీలో కొత్తగా నిర్మించిన సదుపాయంలో ఉంది. ఉద్యానవనం, ఒక వెల్, లీడ్ ప్లాటినం-సర్టిఫైడ్ క్యాంపస్, ఇది ఒక నిబద్ధతకు ఉదాహరణ. ఆరోగ్యకరమైన, పర్యావరణ స్నే ఎహతో పనిచేసే స్థలం. కొత్త 16 మిలియన్ (యూఎస్డి) ర్బ్ఫస్ 300+ మందికి ఉపాధి కల్పిస్తుంది. గతంలో వివిధ బయటి సర్వీస్ ప్రొవైడర్లకు అవుట్సోర్స్ చేయబడిన పాత్రల కోసం, ఇష్టానికి ఇన్-సోర్స్ ప్రతిభను వేగవంతం చేయడానికి రూపొందించిన భారతదేశం ఆధారిత గ్లోబల్ హబ్గా రూపాంతరం చెందుతుంది.సాంకేతికత స్వీకరణ, సాంకేతిక ఆవిష్కరణలను నడపండి . భారతదేశం మన అత్యంత వేగంగా అభివృాఎద్ధి చెందుతున్న మార్కెట్లలో ఒకటిగా కొనసాగుతోంది, దీనికి కీలకమైన ప్రదేశంగా కొనసాగుతోంది. గ్లోబల్ కస్టమర్ సక్సెస్, ఇన్నోవేషన్ను ముందుకు తీసుకెళ్లడానికి మాకు అవసరమైన ప్రతిభ ఉందని ది వాటర్స్ ఇండియా సీఈఓ, వాటర్స్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ డా.ఉదిత్ బాత్రా పేర్కొన్నారు. జిసిసి ఒక మా గ్లోబల్ టీమ్ యొక్క ఏకీకృాఎత పొడిగింపు, ప్రాంతాలలో అత్యుత్తమ కేంద్రంగా సేవలు అందిస్తోంది. సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్, సాంకేతికత, ఉత్పత్తి అభివృాఎద్ధి వంటివి. ఇది ఒక ఉత్తేజకరమైనది. భవిష్యత్ అనేక అవకాశాలను కలిగి ఉన్నందున వాటర్స్ కోసం రోజువాటర్స్ జిసిసిని ప్రారంభించడం భారతదేశంలో మా జట్టుకు ఒక ముఖ్యమైన మైలురాయి. మేము ఎంచుకున్నాము. ప్రతిభ యొక్క లభ్యత మరియు లోతు, స్నేహపూర్వక వ్యాపారం కారణంగా బెంగళూరు పర్యావరణం, మా వినియోగదారులకు దాని సామీప్యత, అని జనరల్ టి అనిల్కుమార్ అన్నారు. వాటర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్. బెంగళూరులోని మా జిసిసి మమ్మల్ని యాక్సెస్ చేయడానికి అనుమతిస్తుంది. మా సాంకేతిక సామర్థ్యాలను వేగవంతం చేయడానికి వాటర్స్ అసాధారణమైన ప్రతిభను అభివృాఎద్ధి చేయండి,భారతదేశంలో మరియు చుట్టుపక్కల ఉన్న మా వినియోగదారులకు మద్దతుగా కార్యాచరణ నైపుణ్యం , ఉత్పాదకత ప్రపంచం.60 సంవత్సరాలకు పైగా వాటర్స్ మానవ ఆరోగ్యం మరియు శ్రేయస్సును మెరుగుపరచడంపై దృాఎష్టి సారించింది. ప్రపంచవ్యాప్తంగా శాస్త్రీయ సాధనాలు, సాఫ్ట్వేర్, రసాయన శాస్త్రాలు. 1988లో, వాటర్స్ మొదటి విశ్లేషణ పరికరాల కంపెనీలలో ఒకటిగా మారింది. భారతదేశంలో కార్యకలాపాలను ప్రారంభించి, తొమ్మిది సైట్లు మరియు 430 మంది ఉద్యోగులకు పెరిగింది, భారతదేశంలోని 2,300 కంటే ఎక్కువ ల్యాబొరేటరీలలో వినియోగదారులకు సేవలు అందిస్తోంది. వాటర్స్ టెక్నాలజీస్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కస్టమర్లు మరియు ఆవిష్కర్తలు ఔషధాల భద్రతను నిర్ధారించడంలో సేవలు సహాయపడతాయి. టీకాలు, ఆహారం మరియు నీటి స్వచ్ఛత, ఉత్పత్తుల నాణ్యత, స్థిరత్వం మిలియన్ల మంది ప్రజలు ప్రతిరోజూ ఉపయోగిస్తున్నారు

## సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ నాయకులు



గండిపేట్, మేజర్న్యూస్ (డిసెంబర్ 07): కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం జరుగుతుందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ అద్యక్షులు మహమ్మద్ అమీన్ అన్నారు. గురువారం ప్రమాణ స్వీకారం నేపథ్యంలో వారు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సయ్యద్ రహీమ్ హుస్సేన్, సయ్యద్ సందాని, మహ్మద్ పాషా, అర్జున్కుమార్, మహ్మద్ అకీల్, మహ్మద్ మక్బూల్, సయ్యద్ ఇర్ఫాన్ హుస్సేన్, సయ్యద్ రుబ్బు, సయ్యద్ సైఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకార సభలో పాల్గొన్న జల్పల్లి కాంగ్రెస్ నాయకులు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్07):తెలంగాణ రెండవ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డి సభలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడూరు శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మస్నా రవికుమార్. ఈ కార్యక్రమంలో రమేష్, నరసింహ, రాజు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ నాయకులు రేవంత్రెడ్డి జన్మదిన వేడుకలు



కందుకూరు, మేజర్న్యూస్ ( డిసెంబర్ 07): బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు వడ్డేపల్లి రేవంత్రెడ్డి జన్మదిన వేడుకులు అభిమానులు స్నేహితుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. గురువారం రేవంత్రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్కట్ చేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జయప్రకాష్రెడ్డి, ఎస్.శ్రీకాంత్రెడ్డి, బాబుల్రెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఎం.శ్రీకాంత్, నవీన్, నేహాంత్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్తో ప్రజలకు దగ్గరవుతాం

### కూకట్పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండి రమేష్




హైదరాబాద్ : తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా రేవంత్రెడ్డి ప్రమాణస్వీకార కార్యక్రమానికి కూకట్పల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండి రమేష్ ఎల్బీనగర్లో రేవంత్రెడ్డి ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్రెడ్డి ప్రజా దర్బార్తో ప్రజలకు దగ్గరవుతారని బండి రమేష్ అన్నారు. మీడియాతో ఆయన మాట్లాడారు. సిఎం రేవంత్ నిర్ణయాలు చూసి కేసీఆర్కు దిమ్మ తిరుగుద్ది. రాష్ట్రంలో నియంత పాలనను అంతమొందించాం. ప్రజా పాలన మొదలు కాబోతోంది. పాలనను గాడిన పెడతాం. ప్రజలు సమస్య చెప్పుకోవడానికి మొన్నటి వరకు అవకాశమే లేదు. ప్రజలందరూ ఎప్పుడైనా ప్రగతి భవన్కు రావచ్చు. కేసీఆర్ అహంకారం పూర్తిగా దించేస్తాం. చేసిన పొరపాట్లకు కేసీఆర్ పశ్చాత్తాపం చెందాలి. అని సూచించారు



## క్రిస్టియన్ల అభివృద్ధికి చొరవ : ఎమ్మెల్యే ప్రకాష్గౌడ్



గండిపేట్, మేజర్న్యూస్ (డిసెంబర్ 07) : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో క్రిస్టియన్ల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్గౌడ్ అన్నారు. గురువారం ఫెడరేషన్ ఆఫ్ ఆల్ చర్చిస్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ బీజేఎంసీ సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో క్రిస్టియన్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా సత్వరమే తనకు తెలియజేయాలని, వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవన్కుమార్, నరేందర్బాబు, శ్రీనివాస్రావు, ప్రమీలా కుమారి తదితరులు పాల్గొన్నారు.

# వేగం పెంచాలి

### కోడ్ ముగిసింది...పాలనలో నిమగ్నమవ్వండి..డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 07):ఎన్నికల కోడ్ ముగిసిందని,అధికార యంత్రాంగం పాలనలో వేగం పెంచి, ప్రజా సమస్యలను పరిష్కరించాలని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ ఆదేశించారు.అసెంబ్లీ ఎన్నికల ముగిసిన సందర్భంగా కె.రవికుమార్ అధికారులకు పలు సూచనలు చేశారు.జాప్యంలో ఉన్న దస్త్రాల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు తెలిపిన సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కమిషనర్ ఆయా విభాగముల అధికారులను ఆదేశించారు.రోడ్లను, డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని మునిసిపల్ సిబ్బందిని ఆదేశించారు. ఏమైన సమస్యలు ఉంటే వాటిని గుర్తించి ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు. వర్షాలు పడుతున్న సందర్భంగావ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ కె.రవికుమార్ తెలిపారు.సమస్యలపై నిర్లక్ష్యం వహించిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రకాశ్గౌడ్ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన బషీర్



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07): తెలంగాణ సాధరణ ఎన్నికల్లో రాజేంద్ర నగర్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపోందిన ప్రకాశ్గౌడ్ను గండిపేట బిఆర్ఎస్ మైనార్టి ప్రసిడెంట్ బషీర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తప్పకుండా అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ అధ్యక్షులు బుద్దొలు శ్రీరాములు, శ్రావణ్, సురేఖ, సయ్యద్ అబ్దుల్ రహీమ్, కలీమ్, ఫయాజ్, నూర్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.